హైదరాబాద్ వార్త



## ప్రాణం తీసిన టిప్పర్ : డ్రైవర్ అతివేగానికి యువకుడు మృతి



రోడ్డు ప్రమాదంలో టిప్పర్ కింద పడి దుర్మరణం చెందిన జంగయ్య మృతదేహం

**నార్సింగి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** టిప్పర్ డ్రైవర్ అతి వేగానికి ఓ ద్విచక్రవాహనదారుడు బలయ్యాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్ ప్రాంతానికి చెందిన జంగయ్య(42) సోమవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో నార్సింగిలోని రోటరీ-1 వద్ద తన హోండా యాక్టీవ(టిఎస్ 11ఇవి 1596)పై వెళ్తుండగా టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో జంగయ్య కిందపడగా అతడి పైనుంచి టిప్పర్ వెళ్లి, తీవ్ర రక్తస్రావమై సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజెనేపల్లి ప్రాంతానికి చెందిన నారాయణ నార్సింగిలో మిగతా 3లో

## రోజంతా..
# 'హైడ్రా'మా

**జీతాలు తగ్గించడంతో రోడ్డెక్కిన మార్షల్స్**
**విధులు బహిష్కరించి ..ఎమర్జెన్సీ సేవలు నిలిపివేత**
**వెంటనే స్పందించిన కమిషనర్ రంగనాథ్**
**గతంలో చెల్లించిన జీతాలే చెల్లిస్తామని హామీ**





కమిషనర్ రంగనాథ్‌తో సమావేశమైన హైడ్రా మార్షల్స్. (ఇన్‌సెట్) విధులు బహిష్కరించిన మార్షల్స్

**హైదరాబాద్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** హైడ్రాలో మార్షల్స్‌గా విధులు నిర్వహిస్తున్న మాజీ సైనికులు రోడ్డెక్కారు. సోమవారం ఉదయం పెద్దఎత్తున సంజీవయ్య పార్కు సమీపంలో సుమారు 150మందికి పైగా విధులు బహిష్కరించి సమావేశమై తమ జరిగిన అన్యాయంపై చర్చించారు. దీంతో మాన్‌సూన్ పనులపై తీవ్రప్రభావం పడింది. అలాగే హైడ్రా కంట్రోల్‌రూం, ట్రైనింగ్ సెంటర్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. దీంతో అధికారులు వెంటనే ఈవిషయాన్ని కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారిని పిలిపించి సమావేశమయ్యారు. ఈసందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ హైడ్రాలో పని చేస్తున్న సిబ్బంది జీతాలు ఎవరివీ తగ్గవని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని రాత్రీ పగలూ పని చేస్తున్న ఉద్యోగుల జీతాలు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం కూడా ఇదే ఆలోచనలో ఉందన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను రెగ్యులరైజ్ చేస్తూ ఇటీవల ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో... హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్ కొంతమంది అనవసరమైన ఆందోళన చెందారని..సోమవారం వారితో మాట్లాడి.. అనుమానాలను నివృత్తి చేశామని.. ఎట్టి పరిస్థితుల్లోనూజీతాలు తగ్గవని తెలిపారు. గతంలో ఉన్న జీతాలే వారికి చెల్లించడం జరుగుతోందని స్పష్టం చేశారు. హైడ్రా అంటే ప్రజల్లో ఎంతో విశ్వాసం, గుర్తింపు ఉందని.. అందుకనుగుణంగా అందరూ కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. సైన్యంలో పని చేసి వచ్చిన వారంతా మార్షల్స్‌గా ఉన్నారని వారి సేవలపట్ల హైడ్రా పూర్తి విశ్వాసంతో ఉందని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. మిగతా రాష్ట్రాల్లో వారికి ఇక్కడికంటే ఎక్కువ జీతాలు చెల్లిస్తున్నట్టయితే.. ఆ విధానాలను కూడా అధ్యయనం చేస్తామన్నారు

# వరుణా వదలవా?

**నగరంపై విరుచుకుపడుతున్న వాన**
**గోదారులుగా మారుతున్న రహదారులు**
**నలుదిక్కులా ట్రాఫిక్ జామ్**



సోమవారం నాటి వర్షం ధాటికి రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ఆటోను తోసుకుంటూ వస్తున్న దృశ్యం



**కిలో మీటర్ల మేర నిలిచిపోతున్న వాహనాలు-నోళ్లు తెరుచుకుంటున్న నాలాలు**
**నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు- అస్తవ్యస్తంగా మారిన జనజీవనం**
**బయటకు రావాలంటే హడలిపోతున్న జనం- కుండపోత వర్షంతో కోసుకుపోతున్న రోడ్లు**



**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కుండపోత వర్షంతో నగరం చిగురుటాకులా వణికింది. ట్రాఫిక్ అతలాకుతల మైంది. జనజీవనం స్తంభించింది. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు వరుణుడు విరుచు కుపడటంతో ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. లో తట్టు ప్రాంతాలు నీటమునిగాయి. అపార్టుమెంట్ల సెల్లార్లలోకి వరద నీరు భారీగా చేరిం ది. ఓపెన్ నాలాలు, డ్రైనేజీల మ్యాన్ హోళ్లు పొంగిపొర్లాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు వరద నీటిలో మునిగి కొట్టుకుపోయాయి. పంజాగుట్ట, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, టోలిచౌకి, ఖైరతాబాద్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, హిమాయత్‌నగర్, చిక్కడపల్లి, అంబర్‌పేట, ఉప్పల్, విద్యానగర్, నల్లకుంట, ఉస్మానియా యూనివర్సిటీ, ముషీరాబాద్, కాచిగూడ, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, చంపాపేట్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలుచోట్ల ప్రధాన రహదారిపై భారీగా వర్షపునీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పంజాగుట్ట, నిమ్స్ వద్ద భారీగా వరదనీరు నిలిచిపోయింది.సికింద్రాబాద్ పరిధిలోని ప్యాట్నీ నాలా నుంచి పైగా కాలనీలోకి వరదనీరు ప్రవహించింది. వరదను అడ్డుకునేందుకు కంటోన్మెంట్ మిగతా 3లో

**భారీ వర్షాలకు పాతబస్తీలో కూలిన పురాతన భవనం** 3లో




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

# బడ్జెట్ కాదు భద్రత ముఖ్యం

**గణేష్‌ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలి**
**నిధుల కొరత లేదు..గతం కంటే అధికంగా ఇస్తాం**
**అన్నిశాఖలు సమన్వయంలో ఏర్పాట్లు పూర్తిచేయాలి**
**జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ కోరారు. ఈమేరకు సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ తేదీన పూర్తి కానున్న గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరి గానే ఈసారికూడా గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగేలా పనిచేయాలన్నారు. ఇప్పటికే వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే జాతీయ రహదారుల్లో ఏమైనా రోడ్లు రిపేర్ ఉంటే వాటిని కూడా చేపడతామన్నారు. పోలీస్ శాఖ సూచన మేరకు నిమజ్జనం సజావుగా, వేగంగా పూర్తి చేసేందుకు గత సంవత్సరం కంటే ఎక్కువ క్రేన్‌లు కూడా ఉపయోగిస్తామని చెప్పారు. గణేష్ ఉత్సవాలకు బడ్జెట్ ప్రాబ్లం లేదని, వివిధ పనుల నిమిత్తం గతం కంటే కూడా అధిక నిధులు కేటాయి స్తామని, లాజిస్టిక్స్ సమకూర్చు తామనీ కమిషనర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యు లకు తెలిపారు. అలాగే గత లోటుపాట్లను సమీక్షి ంచుకుంటూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని తెలిపారు. లాఅండ్ ఆర్డర్ అదనపు సిపి విక్రమ్ సింగ్‌మాన్ గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, అడిషనల్ కమిషనర్‌లు రఘు ప్రసాద్, సుభద్ర, జాయింట్ కమిషనర్ కోట శ్రీవాత్సవ,సిఈ రత్నా కర్, ఎలక్ట్రికల్ సిఈ ప్రభాకర్, జోనల్ కమిషనర్‌లు అను రాగ్ జయంతి, రవి కిరణ్, వెంకన్న, హేమంత్ సహ దేవరావు, అపూర్వ చౌహాన్, అగ్నిమాపక, నీటిపారుదల, పర్యాటకం, ఆరోగ్యం అధికారులు పాల్గొన్నారు.

# కోటపై కవాతు


**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వాతంత్రదినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం గోల్కొండ కోటపై 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుక నిర్వహించే ప్రాంతాన్ని, పరిసరాలను సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లాలో తరచుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చేపట్టే కార్యక్రమానికి ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ షామీయాణాలు, వాటర్ ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్, త్రాగునీరు, బారికెటింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు,పుర ప్రజలకు సీటింగ్ కెపాసిటీ, సౌండ్ సిస్టం తదితర అంశాలపై ఉన్న స్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షి ంచారు. అలాగే కార్యక్రమం నిర్వహణలో ఎక్కడ కూడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కాకుండా నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిదంగా స్టేజిని ఏర్పాటు చేపట్టి సుందరికరణ చేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో ఎక్కువగా పాల్గొంటున్నందున ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. పంద్రాగస్టు రోజున రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ప్రముఖులు విచ్చేయు సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా ఉండాలని అలాగే ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పక్కాగా ఏర్పాట్లను వేగవంతంగా మిగతా 3లో

**పకడ్బందీగా పంద్రాగస్టు ఏర్పాట్లు**
**గోల్కొండ కోటపై భద్రత కట్టుదిట్టం**
**వేడుక నిర్వహణకు అధికారుల కసరత్తు**
**ప్రోటోకాల్ పాటించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం**
**వివిధ శాఖల అధికారులతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ సమీక్ష**



గోల్కొంట కోటపై రిహార్సల్ చేస్తున్న పోలీసు బలగాలు


# అమ్మారావె గుమ్మాడి... మాయమ్మా రావె



**అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ముడుపులు చెల్లించిన భక్తులు**

**నార్సింగి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీలో ఆదివారం అమ్మవారి బోనాల వేడు కలు అంగరంగ వైభవంగా జరిగాయి. పుర ప్రముఖులు, మాజీ మున్సి పల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్‌లు ఈ బోనాల వేడుకలు సవ్యంగా సాగేం దుకు అన్ని విధాలుగా సహకారించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మట్టికుండకు అందంగా పసుపుకు, కుంకుమ బొట్లు పెట్టి, వేపాకులు, నువ్వుల నూనెతో వెలిగించిన దీపం పెట్టుకొని అమ్మారావె గుమ్మాడి... మాయమ్మా రావె గుమ్మాడి... మైసమ్మ రావె గుమ్మాడి.. అంటూ భక్తి పాటలను ఆలపిస్తూ దేవాలయంకు వెళ్లి ముడుపులు చెల్లించుకున్నారు. శివసత్తులు, పోతురాజుల ఆహాకారాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దారుగుపల్లి బాల్‌రామ్, కాలనీ ప్రముఖులు బిక్షపతి యాదవ్, మల్లేష్ యాదవ్, నర్సింగ్‌రావ్, ఆకుల తిరుపతయ్య బసంత్, దారుగుపల్లి ప్రభాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ఇంట్లోనే గంజాయ్
**పెరట్లో మొక్కలు పెంచిన వ్యక్తి అరెస్టు**



●భారీ వర్షాల ఎఫెక్ట్



# సాగర్ హోరు

**ఎగువ వాగులన్నీ పొంగి హిమాయత్‌సాగర్‌లో చేరిక**
**అంతకంతకూ పెరుగుతున్న వరద ఉధృతి**
**మరో రెండు గేట్లను ఎత్తిన అధికారులు**
**మూసి పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తం**

**నార్సింగి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హిమాయత్ సాగర్ జలాశయం ఎగువ ప్రాంతంలో ఉన్న వాగు లు పొంగి పొర్లుతూ, పెద్ద ఎత్తున వరద నీటిని మోసుకు వచ్చి హిమాయత్‌సాగర్‌లో కలిపేస్తున్నాయి. దీంతో ఈ జలాశయంలో నీరు అంతకంతకు పెరుగడంతో సోమవారం జల మండలి అధికారులు మరో రెండు గేట్లు అదనంగా ఎత్తి దిగువన ఉన్న ఈసీ నదిలోకి వరద నీటిని విడుదల చేశారు. మూడు రోజుల క్రితం నాలుగు గేట్ల ద్వారా 1400.క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు, వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో ఆదివారం మూడు గేట్లు మూసి వేశారు. సోమవారం ఉదయం వరకు ఒకే గేటు ద్వారా నీటిని దిగువకు వదిలిపెట్టారు. పైనుంచి నీటి ఉధృతి పెరుగడంతో మళ్లీ రెండు గేట్లు ఎత్తారు. ఇప్పుడు మొత్తం మూడు గేట్లను ఎత్తి దిగువకు వరద నీటిని వదిలి పెడుతున్నారు. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50(2.970టిఎంసిలు)అడుగులు కాగా, ఇప్పుడు 1762.45.(2.687టిఎంసిలు) అడుగుల నీరుంది.

దీంతో ఒక గేటును ఒక ఫీటు, మరో రెండు గేట్లను మూడు ఫీట్ల వరకు ఎత్తారు. జలాశయంలోకి 2.వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, 2,400.క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న ఈసీ వాగులోకి వదిలిపెట్టారు. ఈసీ, మూసీ నదుల పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను ఇదివరకే ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు శాఖల అధికారులు అప్రమత్తం చేశారు. ఎవరూ మూసీ నదుల్లో ఈత పడేందుకు వెళ్ల వద్దని, వీటిల్లో మొసళ్లు ఉన్నాయని హెచ్చరించారు.

# రైలులో వచ్చి చోరీ చేసి.. విమానంలో జంప్

**కోఠి గుజరాత్ గల్లీలోని.. మొబైల్ షాప్ లూటీ**
**నిందితుల ముఠా అరెస్ట్**
**వివరాలను వెల్లడించిన ఈస్ట్‌జోన్ డీసీపీ కె.బాలస్వామి**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కోఠి గుజరాత్ గల్లీలో గత వారం మొబైల్ షాప్ షట్టర్ పగలగొట్టి రూ. 9 లక్షలతో ఉడాయించిన ముఠాను సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం అంబ ర్‌పేట్‌లోని ఈస్ట్‌జోన్ కార్యాలయంలో డీసీపీ బాలస్వామి, సుల్తాన్‌బజార్ ఏసీపీ మట్టయ్యతో కలిసి వివరాలను వెల్లడించారు. డీసీపీ వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మాసరా రామ్ మిగతా 3లో

### చిన్ననాడు పడిన కష్టమే

# నన్నీస్థాయికి తీసుకొచ్చింది

**కె.వి.రమణాచారి**
**నాంపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** విద్య మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని, పిల్లలు చిన్ననాటి నుండే కష్టపడి చదవాలని విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఉద్బోధించారు. తాను ఆ విధంగా లక్ష్యసాధనకు అహర్నిశలు కష్టపడటం వల్లనే అత్యున్నత స్థాయికి చేరుకోగలిగానన్నారు. శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో 10వ తరగతి తెలుగు మీడియంలో మెరిట్ విద్యార్థులైన జాస్మిన్, రుత్విక్‌లకు నోట్‌బుక్స్, నగదు


విద్యార్థులకు పుస్తకాలు, నగదు బహుమతి అందజేస్తున్న రమణాచారి తదితరులు

పారితోషికం అందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమణాచారితోపాటు లంక లక్ష్మీనారాయణ, బుర్రా మోహనకృష్ణ, రచయిత శ్రీధర్, మూర్తి, జొన్నలగడ్డ సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్టు

**రూ.7.70 లక్షల సొత్తు స్వాధీనం**
**కంటోన్మెంట్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల మెడలో నుంచి గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.7.70 లక్షల విలువ చేసే 77 గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ ఈ వివరాలను మీడియాకు తెలిపారు. కాకినాడ ప్రాంతానికి చెందిన కె.లవరాజు (23) పొట్ట కూటి కోసం నగరానికి వచ్చి జీడిమెట్ల సూరారంలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నాడు. మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసయ్యాడు. వచ్చే జీతం సరిపోవడం లేదని దొంగతనాలకు అలవాటుపడ్డాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో రద్దీగా ఉన్న రైళ్ల


నిందితుడిని మీడియా ముందు ప్రదర్శించిన రైల్వే సిఐ

లో మహిళలను టార్గెట్ చేశాడు. మెడలో బంగారు గొలుసులు దొంగిలించడానికి అలవాటు పడ్డాడు. గత ఫిబ్రవరి 26న సింహపురి ఎక్స్‌ప్రెస్, ఈ నెల 2న గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో ఓ మహిళా మెడలో నుంచి గొలుసును చోరీ చేశాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు ప్రత్యేక బృందాలుగా గాలించి నిందితుడ్ని సోమవారం అదుపులోకి తీసుకున్నారు. 7.70 రూపాయలు విలువ చేసే 77 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ తీర్థం

**కంటోన్మెంట్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 2వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు గౌస్‌తో పాటు అతని అనుచరులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.నరేశ్, రఫీక్, మల్లేశ్,నాగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులను సత్కరిస్తున్న ఏసిపి శంకర్ రాజ్

## బదిలీపై వెళ్తున్న పోలీసులకు సత్కారం

**కంటోన్మెంట్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ట్రాఫిక్ విభాగంలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న గోపాలపురం ఏఎస్ఐ ప్రమీళ, హోంగార్డ్ శ్రీకాంత్‌లను సోమవారం ఉత్తర మండలం ఏసిపి శంకర్‌రాజ్ అబినందించారు. గత 5 సంవత్సరాల నుంచి గోపాలపరం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వారు బదిలీపై వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్,ఎస్ఐ. సతీష్‌లు పాల్గొన్నారు.


పాదయాత్రలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

## మురికినీటి కాలువలను ఆధునికీకరించాలి

**గన్‌ఫౌండ్రి, ఆగస్టు 11ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు అస్తవ్యస్తంగా మారిని డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకుగాను అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం, భాద్యత ఎంతైనా ఉందని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ సూచించారు. ఈమేరకు సోమవారం జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలో ఆయన జిహెచ్‌ఎంసి గోషామహల్ సర్కిల్ 14 ఇ.ఇ రాధిక, జలమండలి మేనేజర్ కులశేఖర్ కలసి పాదయాత్ర చేసి సమ్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అనుగుణంగా మురికినీటి కాలువలు, వర్షం నీటి కాలువలను ఆధునికీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవల కురిసన వర్షాలకు జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు చెరువులను తలపించినట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రాజ్‌కుమార్, అనంద్‌బోరే, రఘు, ప్రవీణ్‌జైన్, సందీప్, శ్రీకాంత్, రాజు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్ఖాన ఇన్‌స్పెక్టర్‌గా అనురాధ

**కంటోన్మెంట్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ఉత్తర మండలం కార్ఖాన పోలీస్‌సస్టేషన్ తొలి మహిళా ఇన్‌స్పెక్టర్‌గా బి.అనురాధ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల అదుపుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు పోలీసులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## తుకారాంగేట్‌లో గృహిణి ఆత్మహత్య

**కంటోన్మెంట్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** క్షణికావేశంలో ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బిహార్ ప్రాంతానికి చెందిన సుధీర్ పాశ్వాన్ భార్య రేఖా దేవిలు పొట్టకూటి కోసం నగరానికి వలస వచ్చి ఆజాద్ చంద్రశేఖర్ నగర్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు.
ఫ్లాట్‌ను శుభ్రం చేయమని భర్త సూచించాడు. దీంతో క్షణికావేశంతో ఇద్దరు గొడవ పడ్డారు. భర్త బయటకు వెళ్లిన తరువాత క్షణికావేశంలో రేఖా దేవి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసును సిఐ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.కిరణ్‌కుమార్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.


తుకారాంగేట్‌లో తిరంగ ర్యాలీని ప్రారంభిస్తున్న అడ్డగుట్ట బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తదితరులు

**అడ్డగుట్ట, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను యువత స్పూర్తిగా తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య సూచించారు. హర్‌గర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తుకారాంగేట్ చౌరస్తాలోని సుబాస్ చంద్రబోస్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించి తిరంగ ర్యాలీని ప్రారంభించారు. నాటి త్యాగ ధనులను గుర్తించేది ఒక్క బిజెపికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ మెంబర్ సి.హెచ్.కన్నాభిరామ్, డివిజన్ నాయకులు గంబిరామ్‌పేట్ సాయన్న హరి, శివప్రసాద్, గెల్లు ఉదయ్ యాదవ్, క్రిష్ణ, శివలింగం, వీరేశం, ప్రసాద్, జి.హంసరాజ్, శివాజి, కళావతి, వసంత తదితరులు పాల్గొన్నారు.


మాల మృతవీరులకు నివాళులు అర్పిస్తున్న జి.చెన్నయ్య తదితరులు

## రిజర్వేషన్ వర్గీకరణ రద్దు అయ్యేవరకు పోరాటం

**సైఫాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** అమరుల పోరాట స్పూర్తితో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ రద్దు అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను రాష్ట్ర ప్రభుత్వం పాటించకుండా రాజ్యాంగ విరుద్దంగా వర్గీకరణ చేసిందని ఆరోపించారు. సోమవారం నాడిక్కడ జరిగిన మాల మృతవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజేష్ అధ్యక్షత వహించిన సభలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కె.రాజేష్, బంగి ఆనంద్‌బాబు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడుబైండ్ల శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత తదితరులు పాల్గొన్నారు.
**జగద్గిరిగుట్ట :** మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజేష్ అధ్యక్షతన జగద్గిరిగుట్టలోని ఉర్దూ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మాల అమరవీరుల సంస్మరణ సభలో చెన్నయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కె. రాజేష్, బంగి ఆనంద్ బాబు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి లలిత, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు దిండే సతీష్, బొట్టు బాలకృష్ణ, డాక్టర్ మదు బాబు, గబ్బర్ రాజు, రాదా బాయి, సుదీర్ తదితరులు పాల్గొని మాట్లాడారు.




## మందహెచ్చు కళారూపాన్ని కాపాడుకోవాలి

కళాకారులను సత్కరిస్తున్న మామిడి హరికృష్ణ తదితరులు

**రవీంద్రభారతి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కాటమరాజు కథను పటం ఆధారంగా గానంచేసే అలనాటి గొప్పకళ మందహెచ్చు కళారూపం దురదృష్టవశాత్తు అంతరించిపోతోందని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ ఆవేదన వ్యక్తంచేశారు. దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రవీంద్రభారతిలో జరిగిన సంఘ ప్రథమ కళోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మందహెచ్చులు తెలంగాణలో ఒక ఆశ్రిత కులమని, యాదవ కులానికి చెందినవారని తెలిపారు. తరతరాలుగా యాదవుల ఇళ్లకువెళ్లి వారి వంశచరిత్ర, గోత్రాలు, పుట్టుపూర్వోత్తరాలు కళారూపంలో చెబుతూ జీవనం సాగిస్తారని పేర్కొన్నారు. ఒక పెట్టెలో ఉన్న బొమ్మలను ప్రదర్శిస్తూ కథను వివరించడం ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. మందహెచ్చు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, పెన్షన్‌తోపాటు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని సంఘ ప్రధాన కార్యదర్శి ఊర సంపత్ కోరారు. సంఘ రాష్ట్రాధ్యక్షుడు బొమ్మల పెద్దిరాజు, గౌరవాధ్యక్షుడు బొమ్మల దేవయ్య, అయిలుమల్లు ఉపాధ్యక్షుడు కడెం వీరమల్లు, యాకుపాషా, కోశాధికారి కడెం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి రాములు, బొమ్మెల నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. మామిడి హరికృష్ణ మందహెచ్చు కళాకారులను సత్కరించారు.

## మూసాపేట్‌లో రోడ్డు దాటాలంటే కష్టం!

**మూసాపేట్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** బీసీ వికాస్ సమితి ఆధ్వర్యంలో మూసాపేట్ ట్రాఫిక్ సమస్యపై సోమవారం ప్రజావాణిలో జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైటెక్ సిటీ కెళ్లే మూసాపేట్ నుంచి దారిలో చాలా కొన్ని వేల వాహనాలు వస్తుపోతున్నాయి. మూసాపేట్ చౌరస్తా నుండి కైలాపూర్ వరకు రోడ్డు దాటాలన్న వృద్ధులు, మహిళలు స్టూడెంట్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు వైండింగ్ చేస్తూ మూసాపేట్ చౌరస్తా నుండి కైలాపూర్ వరకు రోడ్డు విస్తరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వేయవలసిందిగా జోనల్ కమిషనర్ కలిసి కోరడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ చిలక ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ డోలక్ నర్సింగ్ రావు, మూసాపేట్ డివిజన్ బీసీ వికాస్ సమితి అధ్యక్షులు ఎం రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వి.ఎల్.రాజు, వడ్లమూరి కృష్ణస్వరూప్ తదితరులు

## మనువాద పాలకులపై తిరుగుబాటు చేయాలి

**సైఫాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** మాల అమరవీరుల అశయాల సాధన కోసం ఎస్సీ వర్గీకరణ రద్దు కోసం సిఎం రేవంత్‌రెడ్డి మనువాద పాలకులపై తిరుగుబాటు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ వి.ఎల్.రాజు పిలుపునిచ్చారు. సోమవారం మాల మహానాడు కేంద్ర కార్యాలయంలో జరిగిన మాల అమర వీరుల సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. తొలుత మాల అమర వీరుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఉమ్మడి ఎపిలో సిఎం చంద్రబాబునాయుడు తీసుకువచ్చిన వర్గీకరణకు వ్యతిరేకంగా 1997 ఆగస్టు 11న లక్షలాది మంది మాలలు సచివాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారని, మాలలపై ప్రభుత్వం గుర్రాలపై దాడి చేయించి, లాఠీచార్జి చేసిందని, ఈ దాడిలో శేషయ్య, నారాయణ, రెడ్డి సత్యనారాయణ తీవ్రంగా గాయపడి మృతి చెందారని,వేలాది గాయాలకు గురైనారని ఆందోళన వ్యక్తం చేశారు. మాల మృత వీరుల త్యాగాలు వృదా కాకూడదని, వారి అశయాల సాధన కోసం పెద్ద ఎత్తున మాలలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంబేద్కర్ వారసులైన మాలలను అణగదొక్కాలని విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశం లేకుండా ప్రధాని నరేంద్రమోదీ అండదండలతో సిఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేసి, దళితులను సామాజికంగా విడదీసారని ఆరోపించారు. రేవంత్‌రెడి , చంద్రబాబునాయుడులను గద్దె దించి, రాజకీయ సమాధి చేయాలని ఆయన మాలలకు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో మాల మహానాడు నాయకులు సంకు శ్రీనివాసులు, జెఎన్‌రావు, పి.సుచంద్ర, చిప్పరి సుబ్బారావు తదితరులు

# కమల దళం తిరంగాభిమానం

### నేడు మహనీయుల విగ్రహాలకు శుద్ధిచేసి దీపారాధన

**చిక్కడపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఘర్ ఘర్ తిరంగా రాబోయే 79వ స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15వ తేదీని పురస్కరించుకుని అడిక్‌మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ విస్తృత కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది.
డివిజన్లో ఉన్న అన్ని పోలింగ్ బూత్‌లో డివిజన్ స్థాయిలో తిరంగా యాత్రలు నిర్వహించాలని, మంగళవారం, బుధవారాల్లో డివిజన్‌లో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలను శుద్ధిచేసి దీపారాధన చేసి పూలమాల సమర్పించే విధంగా చూడాలని, అదేవిధంగా దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసినటువంటి వీర సైనికులు పోలీసు అమరవీరులకు ప్రభుత్వం ప్రకటించిన అవార్డు గ్రహీతలను వారి కుటుంబ సభ్యులను సన్మానించాలని, 14న దేశ విభజన గాయాల స్మృతి దివాస్ జిల్లా స్థాయిలో సదస్సు ఏర్పాటు జరుగుతుందన్నారు. 13, 14 తేదీల్లో ప్రతి ఇంటికి వెళ్లి జాతీయ జెండాను వాళ్ళ ఇంటిపై ఎగుర వేసే విధంగా ప్రేరేపించాలని, ఎంతో గౌరవంగా జాతీయ జెండా అని వారి ఇంటి పైన ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. అదే రోజు అంతే గౌరవంగా జాతీయ జెండాను ఆవిష్కరించేలా చూడాలని, ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరేసేటప్పుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి సెల్ఫీ తీసుకొని హ్యాష్ ట్యాగ్ ఘర్ ఘర్ తిరంగా, హ్యాష్ ట్యాగ్ తిరంగా లో పోస్ట్ చేయాలని వివరించారు.


జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్

## మోతీనగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 11, ప్రభాతవార్త :** మోతీనగర్ ప్రాంతంలో కబీర్‌నగర్ బస్తీలో నాలా సమస్యను పరిష్కరించాలంటూ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్ సోమవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని రహదార్ల వెంబడి చెట్టుకొమ్మలు తొలగించాలని వీధి దీపాల సమస్యను పరిష్కరించాలంటూ కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తొందర్లోనే సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంపీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, తూము సచిన్, ఆనంద్‌రెడ్డి, బాబి ముదిరాజ్, మహేష్‌యాదవ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు పాటలతో సినీ సంగీత విభావరి

**చిక్కడపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని దశాబ్దాలుగా ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న గొప్ప నటుడు చిరంజీవి అని అంతర్జాతీయ గాయకుడు డాక్టర్ చింతలపూడి త్రినాథరావు అన్నారు. సోమవారం సుప్రసిద్ద సినీనటులు చిరంజీవి జన్మదిన సందర్భంగా కవితానాయుడు మెగా ఈవెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో చిరంజీవి పాటలతో పాతిక మంది గాయనీగాయకులతో అద్భుత సినీ సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమానికి నిత్యగానతపస్వి త్రినాథరావు, హాస్యబ్రహ్మ శంకరనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. కవితానాయుడు అలుపెరుగని గాయని అని వక్తలు ప్రశంసించారు. అనంతరం ఆమెను అతిథులు ఘనంగా సత్కరించారు.


రాజుచారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

## బస్తీ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులకు నాయకులకు వారధిగా నిలవాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వి.రామారావునగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన రాజుచారి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావును కలిశారు. అందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనునిత్య ప్రజల మధ్యే ఉంటూ సమ్యల పరిష్కారినికి తగిన విధంగా కృషి చేయాలని సూచించారు. బస్తీ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్‌ను కలువగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.రామారావునగర్ మాజీ అధ్యక్షులు నాగుల సత్యం, మాజీ అధ్యక్షులు వెంకటయ్య యాదవ్, యశ్వంత్, సుభాష్‌రెడ్డి, నజీర్, ముఖ్తార్, సత్యనారాయణ, శివ, ఆవుల సంజీవ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బి.ఎన్.రమేష్‌మాదిగ

## వృద్దుల, వికలాంగుల మహా గర్జనకు ఎంఆర్‌పిఎస్ మద్దతు

**సైఫాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** వృద్దులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, క్యాన్సర్ తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి 15 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్' పేరిట సెప్టెంబరు 3న నిర్వహించే 'మహా గర్జన'కు మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) సంపూర్ణంగా మద్దతు తెలిపింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు బి.ఎన్. మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల కృష్ణమూర్తిమాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా వృద్దులకు, వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా అమలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, దీంతో వృద్దులు, వికలాంగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబరు 3వ తేదీన జరిగే మహాగర్జన కార్యక్రమంలో వికలాంగులు, వృద్దులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వారు ఎంఆర్‌పిఎస్ మీడియా కన్వీనర్‌గా సుంకశాల సంపత్‌మాదిగను నియమించి, నియామకపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో సురేష్‌మాదిగ, మేడి రమేష్‌మాదిగ, అలివేలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు11 ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగావఉుందని, ఈ సమస్యపై అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నా పట్టించుకోకపోవడంపై సూరారం రాజీవ్ గృహకల్ప ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. సోమవారం ఐడిపిఎల్ కాలనీలోగల జలమండలి కార్యాలయంవద్ద జనరల్‌మేనేజర్ మాధవికి ఈమేరకు టిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మినారాయణ నాయకత్వంలో వినతిపత్రం సమర్పించారు. రాజీవ్‌గృహకల్ప బ్లాక్103 దగ్గర డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైందని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈవిషయమై తాము పలు ప్రజావాణి కార్యక్రమాలలో ఫిర్యాదులు అందించినా సంబందిత విభాగం చర్యలు చేపట్టకపోవడంపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా టిఆర్ఎస్‌నాయకులు గుబ్బల లక్ష్మినారాయణ మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న టెక్నికల్ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టకపోతే ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజీవ్‌గృహకల్ప వాసులు శర్మ, బమ్మిడి రాణి, నాగలక్ష్మి, విజయలక్ష్మి, శిరీష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## బోయిన్‌పల్లి ఉర్సువేడుకల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఉర్సువేడుకలు మత సామస్యానికి ప్రతీక అని, హిందూ,ముస్లిం సోదరులు కలిసి మెలిసి ఉర్సువేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం రాత్రి బోయిన్‌పల్లి కడక్‌పురలోని దర్గాలో నిర్వహించిన ఉర్సువేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, ముస్లిం మైనార్టీ నేతలు అన్వర్ సబ్రి,ఇర్ఫాన్, ఖాద్రి, హుస్సెన్, హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

## రోగాలకు నిలయంగా రాజధాని

**ముషీరాబాద్, ఆగస్ట్ 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ హయాంలో ఆరోగ్య రాజధానిగా వెలుగొందిన నగరం నేడు రోగాలకు నిలయంగా మారిందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా విమర్శించారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిట లాడుతున్నాయని, పరిస్థితిని పర్యవేక్షించి, సమీక్షించే వారే కరువయ్యారన్నారు. గాంధీ ఆసుపత్రిలో డెంగ్యూవ్యాధితో ఒక బాలింత చనిపోయిందని, పుట్టిన బిడ్డకు కూడా డెంగ్యూ సోకిందని గుర్తు చేశారు. తక్షణమే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలని, ప్రజలకు సరైన పాలన అందించలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి భట్టి విక్రమార్కలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, తడక వినోద్, కిరణ్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో విజేతలకు సత్కారం

**చిక్కడపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** శరీర దేహధారుడ్యానికి క్రీడలు ఎంతగానో ఉపరిస్తాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ అన్నారు. సోమవారం శారీరక విద్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీలలో బాగ్ లింగంపల్లి కళాశాల ఆటోనోమస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడవ స్థానం నిలిచింది. ఈ విద్యా సంవత్సరంలో టోర్నీ లో 15 పాయింట్స్‌ను కళాశాల సాధించింది. బహుమతుల ప్రదానోత్సవానికి ప్రొఫెసర్ ఎం.కుమార్, రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ నాయక్, అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ కిషన్, ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ ఎల్.బి. రాథోడ్ , ఐసిటి (పురుషులు) కార్యదర్శి ప్రొఫెసర్ రాజేష్ , బోర్డ్ ఆఫ్ కంట్రోల్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. దీప్లా పాల్గొని అంబేద్కర్ కళాశాలకు ట్రోఫీ, సర్టిఫికెట్ అందజేసారు.


పుస్తకావిష్కరణలో పాల్గొన్న రచయిత విజయగోలి, మామిడి హరికృష్ణ, బిక్కికృష్ణ తదితరులు

## నవరాగిణి గజల్స్ పుస్తకం ఆవిష్కరణ

**రవీంద్రభారతి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కథలను, భావోద్వేగాలను సులభంగా వ్యక్తీకరించి అందరినీ ఆకట్టుకునేందుకు గజల్ ప్రక్రియ ఉపకరిస్తుందని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తెలిపారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ గజల్ కవయిత్రి విజయగోలి రచించిన 3వ గజల్ సంపుటి నవరాగిణి పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. సుప్రసిద్ధకవి కళారత్న డా. బిక్కికృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సాహితీవేత్తలు కమిలిశ్రీ, సూరారం శంకర్, డా. విజయలక్ష్మి పండిట్, మౌనశ్రీ మల్లిక్, వాసిరెడ్డి మల్లీశ్వరి, రాజేష్ పగడాల, భార్గవి, సారంగపాణి పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

## కోకాపేట్ చెరువు వద్ద వనమహోత్సవం

**నార్సింగి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం అందరం స్వచ్ఛందంగా మొక్కలు పెంచుదామని రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ చెరువు వద్ద వన మహోత్సవంలో భాగంగా కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముంగి జైపాల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రామేశ్వరం నర్సిహ్మా, క్యాతం అశోక్ యాదవ్, గండయ్య ముదిరాజ్, కిరణ్ కుమార్, హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పిఐ దక్షిణ భారతదేశ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రవణ్ కుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) దక్షి ణ భారతదేశ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అయిరేణి శ్రవణ్ కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సమావేశంలో ఈ వివరాలను పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ

**జీడిమెట్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సూరారం కాలనీ సుందర్ నగర్‌లో మహిళా ఎంపవర్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యాలయాన్ని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ డాక్టర్ దాక్షాయిని, స్థానిక మహిళ నాయకురాలు, స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రథశాల షెడ్డు నిర్మాణ పనులు

**చిక్కడపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** భారీ వర్షానికి చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో విరిగి పడ్డ రథశాల షెడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టబోతున్నట్లు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్ గౌడ్, కార్యవనిర్వహణాధికారి అన్నపూర్ణ వివరించారు. సోమవారం షెడ్డు కూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. కూలిన శక లాలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, పునర్నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. భక్తులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తిరిగి నూతన షెడ్డు నిర్మించే పనులు జరుగుతున్నాయన్నారు. ఆలయం సూపరింటెండెంట్ రమేశ్ తదితరులు ఉన్నారు.

## నులిపురుగుల మాత్రలు పంపిణీ

**ముషీరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ యూపీహెచ్‌సీ కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. వీటిని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో, పాఠశాలలో, యూపీహెచ్‌సీ కేంద్రాలలో పిల్లలకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకున్నారని వివరించారు.

## రజక సంఘం అభివృద్ధికి కృషి

### - ఎమ్మెల్యే అహ్మద్ బలాల



రజక సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల , చిత్రంలో సంఘం అధ్యక్షుడు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి మావురపు నరసింహ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 11, ప్రభాతవార్త:**
రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ముసారాంబాగ్ శ్రీపురంకాలనీలోని ధోబి ఘాట్ లో రూ. 11 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే బలాల ముఖ్య అతిథిగా హాజరై రజక సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి లక్షలాది నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో స్థానిక ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్లను నిర్మించడం జరిగిందని వివరించారు. మలక్ పేట నియోజకవర్గంలో ఇప్పటివరకు కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ముసారాంబాగ్ రజక సంఘం అధ్యక్షుడు వై. సత్తయ్య, ప్రధాన కార్యదర్శి మావురపు నరసింహ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మలక్ పేట్ గణేష్ ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా రాజు



చౌకి రాజును సన్మానిస్తున్న చౌకి రవికుమార్, వేముల విజయకుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 11, ప్రభాతవార్త:**
ఓల్డ్ మలక్ పేట్ గణేష్ ఉత్సవాల కమిటీ చైర్మన్గాఉ చౌకి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఓల్డ్ మలక్ పేట్ సాయి గణేష్ గ్రంధాలయంలో జరిగిన సమావేశంలో చౌకి రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మలక్ పేట ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో చౌకి రాజుకు పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు చౌకి రవి కుమార్, పిస్ కమిటీ సభ్యులు వేముల విజయకుమార్, బాబు శ్రీనివాస్, శ్రీకాంత్, రేవంత్, బూగుడాల రాజు, చీపురు రాజా రావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం చర్యలు


### - కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ



విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్‌ను అందజేస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

**మలక్ పేట ,ఆగస్టు 11, ప్రభాతవార్త:**
పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం తగిన చర్యలు చేపట్టాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ముసారాంబాగ్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు ఆమె ఆల్బెండజోల్ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 18వ తేదీ వరకు మందులు అన్ని ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని వివరించారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు మందులు వేయాలని తెలిపారు. మందులను వేయడంతో నులిపురుగులను నిర్మూలించి, రక్తహీనత రాకుండా నివారిస్తుందని తెలిపారు. నులిపురుగుల నివారణ కోసం పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది డివిజన్ లో పర్యటించి మందులను అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కనకవల్లి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు తరుణ్, సిబ్బంది విజయ్, స్వరూప రాణి, రేణుక, రిబేక, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## వైదేహినగర్ కాలనీ పేరును మరొకరు వాడుకోరాదు



విలేకరుల సమావేశంలో వైదేహినగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు.

**వనస్థలిపురం. ఆగస్టు. 11. ప్రభాతవార్త :**
బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ పేరును స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకుంటే ఉపేక్షించేది లేదని వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.అసోసియేషన్ సర్వసభ్య సమావేశం కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు పి. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కొందరు వ్యక్తులు కాలనీ ఐక్యతను దెబ్బతీసేందుకు వైదేహినగర్ నార్త్ కాలనీ,సీనియర్ సిటిజన్స్ పేరున మరొక అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకున్నార న్నారు.హుడా రికార్డు లలో వైదేహినగర్ కాలనీ మాత్రమే ఉంటుందని,రిజిస్ట్రేషన్ సైతం వైదేహినగర్ పేరున జరిగాయన్నారు. గత 35 ఏళ్ల క్రితం ఏర్పడ్డ వైదేహినగర్ సంక్షేమ సంఘమే అసలైనది అన్నారు.సాయిబాబా గుడి లైన్ లో,సిధార్థ స్కూల్ వద్ద సి.సి.రోడ్లను కార్పొరేటర్ లచ్చిరెడ్డి, ఎంపీ.ఈటల సహకారం తో నిర్మించామన్నారు.అసంపూర్తిగా ఉన్న జి.ఓ.118 రిజిస్ట్రేషన్‌ల సమస్యను టి.పి.సీసీ.ప్రచారకమిటి చైర్మన్ మధుయాష్కీ దృష్టికి తీసుకెళ్లి,సమస్య పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పి.సి.ఎచ్. వెంకటేశ్వర్లు, ఏ.కృష్ణారావు, రవీందర్ రావు, ఎన్. వెంకటేశ్వర్లు,నామ కోటేశ్,జంగారెడ్డి,నర్సింహారెడ్డి, శివ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చట్టబద్ధత ఉంది



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు, రాజేందర్ రెడ్డి

**వనస్థలిపురం. ఆగస్టు. 11. ప్రభాతవార్త :**
బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ కు చట్టబద్ధత ఉన్నదని అసోసియేషన్ అధ్యక్షుడు పొగుల రాంబాబు,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి లు తెలిపారు. నార్త్ కాలనీలోని కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైదేహినగర్ కాలనీ పేరు వాడుకోవడానికి ఎవరి అనుమతి అవసరం లేదన్నారు. ఒకే కాలనీలో ఒకే అసోసియేషన్ ఉండాలని ఏ చట్టంలో లేదన్నారు.వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2022 అక్టోబర్ లో రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీ లో చట్టబధంగా రిజిస్ట్రేషన్ చేయుంచామన్నారు. అసోసియేషన్ తో పాటు 7 గురు సభ్యులకు చట్టబద్ధత ఉందన్నారు. ఎవరైతే తమ అసోసియేషన్ కు గుర్తింపు లేదని చెప్పారో, వారికె చట్టబద్ధత లేదన్నారు. వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు మాత్రమే చట్టబద్ధత ఉందని, అసోసియేషన్ సభ్యులకు చట్టబద్ధత లేదన్నారు.తమ కాలనీలో సైన్ బోర్డులను తొలగిస్తామని చెప్పిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగలలో తమ అసోషియేషన్ పేరును పొందుపరచడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో సాయి బాబా గుడి లైన్ లో సి.సి.రోడ్డు తో పాటు అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు.118 జి.ఓ.కు కర్త,కర్మ, క్రియ, సుధీర్ రెడ్డి అని గుర్తుచేశారు.చివరి ఇంటివరకు కన్వీనియన్స్ డీడ్ ఇప్పించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు.తమ కాలనీ కి సంబంధించిన కమ్యూనిటీ హాల్ ను చట్టప్రకారం స్వాధీనం చేసుకుంటామన్నారు. రోడ్డు అవతల కాలనీ వాసులు కొందరు తమ కాలనీకి నూతన కమిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని తమను కోరారని,ఎన్నికలు జరిపిస్తే తాము సహకరిస్తామని తెలిపామని రాం బాబు, రాజేందర్ రెడ్డిలు తెలిపారు. ఈ సమావేశంలో వేణుగోపాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులు ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలి



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**
భవన కార్మికులు ఇన్సూరెన్స్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని సరూర్‌నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ మల్లెపాక వీరయ్య కోరారు. సరూర్‌నగర్ సర్కిల్ భవననిర్మాణ కార్మిక యూనియన్ లేబర్ అడ్డా గుంజ పోలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవడం వల్ల బోర్డు నుండి కార్మికులకు పథకాలు ఉపయోగపడతాయన్నారు. కార్మికులు ప్రమాదంలో చనిపోతే రూ.6.30 లక్షలు, సహజంగా మరణిస్తే రూ.1.30 లక్షలు, మొదటి, రెండవ కాన్పుకు రూ.30వేల చొప్పున, ఆడపిల్ల పెళ్లి కానుక రూ.30వేలు అందుతాయి అన్నారు.ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా లేబర్ అడ్డా మీద సూచించిన రేట్ల పట్టిక ప్రకారంగా పనికి పోవాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని లేబర్ అడ్డా అధ్యక్షులు సిహెచ్.శోభన్ బాబు, ప్రధానకార్యదర్శి బి.రంగారావు, కోశాధికారి జి.వెంకటేష్, ఉపాధ్యక్షులు జి.పోలయ్య, కోట్ల వెంకటయ్య, జి.వెంకటేశ్వర్లు, పట్నం బాబు, వెంకన్న, కృష్ణ, సరోజ, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన మిథిలానగర్ కాలనీలో సబితా ఇంద్రారెడ్డి పర్యటన



మిథిలానగర్ కాలనీ వరద ముంపు సమస్యలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కాలనీలో వరద నీరు సాఫీగా వెళ్లడానికి జెసిబిలతో బురదను తొలగిస్తున్న దృశ్యం

**సరూర్‌నగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**
కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద ముంపుకు గురైన మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ మంత్రాల చెరువు దిగువనున్న మిథిలానగర్ కాలనీని సోమవారం స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బాధిత కాలనీవాసులతో కలిసి పాదయాత్రలు చేస్తూ ముంపుకు గురైన కాలనీ రోడ్లను పరిశీలించారు. అదే విధంగా వరద నీరు చొచ్చుకొని వచ్చిన ఇళ్ళను కూడా పరిశీలించారు. కాగా మీర్‌పేట్ కార్పొరేషన్ తరపున కాలనీలో వరద నీరు సాఫీగా వెళ్లడానికి జెసిబిలతో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అయితే స్థానిక కాలనీవాసులు వరద సమస్యలను సబితారెడ్డికి వివరించారు. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వరద నీరు కాలనీని ముంచెత్తుతున్నదనీ దీని వల్ల కొన్ని వీధుల్లో ఇళ్ళ నుండి బయటకు రాలేని పరిస్థితి ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కంటే ముంపు సమస్య తీవ్రత తగ్గినా శాశ్వత పరిష్కారం కావడం లేదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన సబితారెడ్డి మాట్లాడుతూ వరద ముంపు నివారణ కోసం దశల వారీగా పలు పనులు చేపట్టడం జరిగిందనీ అయితే ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆమె కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్నందున స్థానిక కాలనీలో వరద నీరు వల్ల ముంపు కాకుండా సాఫీగా వెళ్లేటట్లు చూడాలని ఆమె ఆదేశించారు. ఈ మేరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పనులు చేపట్టాలని సబితారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దీప్‌లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్లు మాదరి సురేఖ రమేష్, ఎనుగుల అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

**సైదాబాద్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** నులిపురుగుల నిర్మూలన జాతీయ దినోత్సవం సందర్భంగా సైదాబాద్ డివిజన్‌లోని అంగన్‌వాడి పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ రఫియా సుల్తానా, సిస్టర్ నీలిమ, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సతీష్ కుమార్, సురక్షిత, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు..**

సైదాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలో మెయిన్ రోడ్డుపై డ్రైనేజీ పొంగి పొర్లుతుండడంతో కార్పొరేటర్ అరుణ సంబంధిత సిబ్బందిని పిలిపించి సమస్యను పరిష్కరింపచేశారు. అనంతరం సుమధుర అపార్ట్‌మెంటు వాసులతో సమావేశమై స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్‌గూడ వినాయకహిల్స్ సమస్యల పరిశీలన



డిఇఇ వెంకన్నకు సమస్యలు వివరిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ వినాయకహిల్స్ ఫేస్-2లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను సోమవారం అధికారులు పరిశీలించారు. కాలనీ సమస్యలను అల్మాస్‌గూడకు చెందిన మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి కమీషనర్ సరస్వతి దృష్టికి తేవడంతో స్పందించిన ఆమె డిఇఇ వెంకన్న తదితరులను ఫీల్డ్ విజిట్‌కు పంపారు. ఈ నేపథ్యంలో కాలనీలో పర్యటించిన డిఇఇ వెంకన్నకు రాఘవేందర్‌రెడ్డి స్థానిక కాలనీవాసులతో కలిసి డ్రైనేజీ సమస్యలను వివరించారు. కాలనీలో పొంగి ప్రవహిస్తున్న డ్రైనేజీలను అధికారులు పరిశీలించారు. ఈ మేరకు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాఘవేందర్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శంకర్ యాదవ్, శంకర్ నాయక్, శర్మ, భరత్, మురళీధర్‌రావు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సుధాకర్ గుప్త, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా శంకర్

**మేడిపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త ;**
తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పీర్జాదిగూడకు చెందిన కోట్ల శంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తరావు ప్రకటించారు. ఈ సందర్భంగా కోట్ల శంకర్ మాట్లాడుతూ... మున్నూరు కాపు సంఘం, కులస్తులకు గత మూడు దశాబ్దాల కాలంగా తన వంతు బాధ్యతగా సేవలందిస్తునని వెల్లడించారు. పీర్జాదిగూడ మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడిగా, యాదగిరి గుట్ట లక్ష్మీ నర్సింహ స్వామి మున్నూరు కాపు సంఘం సత్రం ట్రస్టు బోర్డు శాశ్వత సభ్యుడుగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినా అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపుల వాణిజ్య, వర్తకం, వ్యాపార అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని కోట్ల శంకర్ స్పష్టం చేశారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సిఎం రేవంత్ రెడ్డి కృషి

### : మాజీ డైరెక్టర్ దండెం రాజశేఖర్ రెడ్డి



**మలక్ పేట ,ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం ఎంతో కృషి చేస్తున్నారని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మలక్ పేట నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి తరలివెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతి కి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేత



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**బోడుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త :**
ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి నారాపల్లి వరకు గల ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరుతూ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని సచివాలయంలోని ఆయన కార్యాలయం లో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు తోటకూర వజ్రేష్ యాదవ్ , మందమల్ల పరమేశ్వర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే రోడ్డును మరమ్మత్తు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఫ్లైఓవర్ పనులను చేసే విధంగా కేంద్ర మంత్రి తో మాట్లాడతానని చెప్పారు.

## నూతన డ్రైనేజీ లైన్ల పనులు ప్రారంభం



బోడుప్పల్ కార్పొరేషన్‌లో డ్రైనేజ్ పనులు ప్రారంభించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**బోడుప్పల్ ,ఆగస్టు 11 ప్రభాతవార్త :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14, 15,16 డివిజన్ లో 1.75 లక్షల నిధులతో నూతన డ్రైనేజీ లైన్లను ప్రారంభించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ , కుంభం కిరణ్ కుమార్ రెడ్డి , పోగుల దిలీప్ రెడ్డి, ప్రకాష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి ఆగస్టు11, ప్రభాతవార్త :**
మల్కాజ్గిరి సర్కిల్ ,జోనల్ కార్యాలయాలలో నిర్వహించిన ప్రజావాణిలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ... తీవ్ర వర్షాల దృష్ట్యా అత్యవసర సమావేశం నిర్వహించాలని డి.సి సుల్తానా మరియు జోనల్ కమీసినర్ రవి కిరణ్‌ని కోరారు. వర్షాల వల్ల ఇబ్బందికి గురవుతున్న ప్రాంతాల్లని గుర్తించి ప్రత్యేకంగా మొన్సూన్ పెట్రోల్ టీమ్స్ ఏర్పాటు చెయ్యాలన్నారు.అదే విధంగా ఓల్డ్ మల్కాజ్గిరి వ్యాయమ శాల లో స్పోర్ట్స్ కోసం బాస్కెట్ బాల్ కోర్ట్ మరియు పార్క్ ఏర్పాటు చెయ్యాలన్నారు.అదే విధంగా దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో షిరిడి సాయి కాలనీలో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అశోక్, మల్లికార్జున్ గౌడ్, మురళి గౌడ్, నందు యాదవ్, మాధవ్, శ్రీనివాస్, బాబు, సువర్ణ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి : లచ్చిరెడ్డి



అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జిహెచ్ ఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లచ్చిరెడ్డి

**వనస్థలిపురం. ఆగస్టు. 11. ప్రభాతవార్త.**
బి యన్ రెడ్డి నగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ,ఐఏ గారికి బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లలో నూతనంగా ఏర్పడిన కాలనీలకు మౌలిక సదుపాయాలు మరియు కాలనీలలో నూతన రోడ్లు,పార్కుల స్థలాలకు ప్రహరి గోడలు, సంక్షేమ సంఘం భవనాలకు మరియు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ గారు కమీషనర్ గారిని కోరడం జరిగింది. సాహనుకూలంగా స్పందించిన కమిషనర్ గారు డివిజన్ అభివృద్ధికి అతి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.


## విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ



మందులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**
జాతీయ నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం సోమవారం నాగోల్ డివిజన్ జైపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం మాత్రల పంపిణీజరుగుతుందన్నారు. ఆరోగ్య కరమైన అలవాట్లు, ఆనందకరమైన బాల్యం కోసం కృషి చేయాల్సి ఉంటుందని తెలిపారు. పోషకాహార లోపం వలన రక్త హీనత, శారీరక మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని తెలిపారు. పిల్లలకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని గోర్లు పెంచుకోరాదని, శరీరంలో సూక్ష్మ క్రిములు చేరుతాయని, ముఖ్యంగా భోజనానికి ముందు భోజనం తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పండ్లు, పాలు మంచి శుభ్రమైన ఆహారం తీసుకోవాలన్నారు. 71 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ఉపాధ్యాయులు అనంతరెడ్డి, మేరీబ్యూల, గాయత్రి, రాజేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.

## క్యూబా సంఘీభావంగా నిధుల సేకరణ



నిధులు వసూలు చేస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**
ఆనంద్ నగర్ సిఐటియు స్ట్రీట్ విండర్స్ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధులను నాయకులు సేకరించారు. మన ప్రజలు క్యూబాకు అండగా నిలబడుతూ ధన, వస్తు రూపంలో చేయూతనిచ్చారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సి రెడ్డి తెలిపారు. ఆపదలో ఉన్న క్యూబా ప్రజలను ఆదుకోవడానికి ముందుకొచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ అధ్యక్షులు ఎరుపుల యాదయ్య, కార్యదర్శి కొత్త సైదులు, కృష్ణ, సుజాత, జ్యోతి, వెంకన్న, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.